క్లుప్తంగా

బోరుబావి ఏర్పాటుకు సర్వే



నీటి లభ్యతను గుర్తిస్తున్న డీడీ దుర్గాప్రసాద్

విజయనగరం ఫోర్ట్: ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి ఆవరణంలో ఉన్న ఆయుష్ హెల్త్, వెల్‌నెస్ సెంటర్‌లో కొత్త బోరుబావి ఏర్పాటుకు గురువారం సర్వే నిర్వహించారు. భూగర్భ జలశాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎన్‌వీకే దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో జియాలజిస్టులు అత్యాధునిక సాంకేతిక పరికరాలతో నీటి లభ్యతను గుర్తించారు. జెడ్పీ నిధులు రూ. 2 లక్షలతో బోరు వేస్తున్నట్లు దుర్గాప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ బి.ఉమాశంకర్, డీఈ సునీత, ఏఈ భవానీ, సీనియర్ ఆయుర్వేద వైద్యాధికారి ధనుంజ రావు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి



నోట్లో గడ్డి పెట్టుకుని నిరసన వ్యక్తం చేస్తున్న మున్సిపల్ కార్మికులు

నెల్లిమర్ల: ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు కిల్లంపల్లి రామారావు డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులు గురువారం వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ, కరోనా సమయంలో ప్రాణాలు సైతం పక్కన పెట్టి సేవలు అందించిన నగర పంచాయతీ కార్మికులను ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలోయూనియన్ నాయకులు టి. బాబూరావు, బి. హరిబాబు, జె. శ్రీను, బి. రాము, టి. లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం నేడు

డెంకాడ: విద్యుత్ లైన్ల నిర్వహణ పనులు కారణంగా మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 3 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు విద్యుత్ శాఖ ఏఈ పి.అప్పలస్వామి నాయుడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ముంగినాపల్లి, డి.కొల్లాం, గుణుపూరుపేట, పెదతాడివాడ, పినతాడివాడ, గొడిపాలెం, వెదుళ్లవలస గ్రామాలకు సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

అంధుల ఆరాధ్యదైవం లూయీ బ్రెయిలీ



విద్యార్థికి కేక్ తినిపిస్తున్న ఎంఈఓ మూర్తి

నెల్లిమర్ల: లూయీ బ్రెయిలీ అంధుల ఆరాధ్య దైవమని మండల విద్యాశాఖాధికారి యూఎస్ఎన్ మూర్తి అన్నారు. గురువారం స్థానిక భవిత కేంద్రంలో బ్రెయిలీ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ, అంధ విద్యార్థుల చదువు కోసం బ్రెయిలీ చేసిన కృషి మరువలేనిదని చెప్పారు. కార్యక్రమంలో ఐఈఆర్టీలు బి. అప్పలనాయుడు, పురుషోత్తంనాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

కళ్లద్దాల పంపిణీ



కళ్లద్దాలను విద్యార్థులకు అందిస్తున్న ఆప్తాలమిస్ట్ మజ్జి గణపతిరావు

డెంకాడ: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాల్లో దృష్టి లోపంతో బాధపడుతున్న విద్యార్థులకు కళ్లద్దాలు పంపిణీ చేస్తున్నామని జేపీఎస్ కంటి వైద్యశిబిరాల ఆప్తాలమిస్ట్ మజ్జి గణపతిరావు అన్నారు. మోపాడ సమీపంలో ఉన్న కేజీబీవీలో 42 మంది విద్యార్థులకు అంధత్వ నివారణ సంస్థ ద్వారా ప్రభుత్వం ఉచితంగా మంజూరు చేసిన కళ్లద్దాలను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల్లో 2,766 మంది విద్యార్థులకు నేత్ర పరీక్షలు నిర్వహించి, 167 మంది దృష్టిలోపంతో బాధపడుతున్నట్లు గుర్తించామన్నారు. దీనిలో భాగంగా కేజీబీవీకి చెందిన 42 మంది విద్యార్థులకు కళ్లద్దాలు అందించామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ భవానీ, మోపాడ పీహెచ్‌సీ హెచ్ఎస్ సత్యనారాయణ, ఆరోగ్య పర్యవేక్షకుడు సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మేలు జరగాలన్నదే సీఎం ధ్యేయం

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి
- వాడవాడలా పింఛన్ల పంపిణీ

విజయనగరం: ప్రజలకు మేలు జరగాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ధ్యేయమని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. అందుకు తగ్గట్టుగానే ఇచ్చిన మాట ప్రకారం వృద్ధులు, వితంతువులకు మూడు వేల రూపాయల పింఛన్ అందజేస్తున్నారని తెలిపారు. పెరిగిన వృద్ధాప్య పింఛన్లను 26, 27 డివిజన్‌లకు సంబంధించిన లబ్ధిదారులకు గురువారం స్థానిక జొన్నగుడ్డిలో నిర్వహించిన కార్యక్రమంలో అందజేశారు. కార్యక్రమంలో ముందుగా టీపీఆర్‌ఓ సింహాచలం ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. అనంతరం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ, ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన ప్రకారం మూడు వేల రూపాయలు పింఛన్ అందిస్తున్నట్లు తెలిపారు. రాజకీయాలకతీతంగా లబ్ధిదారులందరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వ లక్ష్యమన్నారు. మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ, కష్టకాలంలో ఆదుకున్న వారే నిజమైన నాయకులన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా నేరుగా వలంటీర్లు పింఛన్ మొత్తాన్ని ఒక్క రూపాయి లంచం తీసుకోకుండా వృద్ధులకు అందిస్తున్నారంటే ఆ ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ ఆర్. శ్రీరాములనాయుడు, అసిస్టెంట్ కమిషనర్ ప్రసాదరావు, వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షుడు ఆశపు వేణు, రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి మండల డైరెక్టర్ ఎస్. బంగారునాయుడు, జోనల్ ఇన్‌చార్జ్ రెడ్డి గురుమూర్తి, స్థానిక కార్పొరేటర్ దుప్పాడ సునీత, ఎవర్ణ కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.



భోగాపురంలో నూతనంగా మంజూరైన పింఛన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు



విజయనగరం: పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి హాజరైన పింఛన్ లబ్ధిదారులు

పండగలా పంపిణీ..

విజయనగరం రూరల్: పెంచిన వైఎస్సార్ పింఛన్ కానుక పంపిణీ కార్యక్రమం మండలంలోని 13 గ్రామ సచివాలయాల పరిధిలో ఉన్న గ్రామాల్లో పండగలా నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు లబ్ధిదారుల ఇళ్లకు వద్దకు వెళ్లి రూ. 3 వేలు చొప్పున అందజేశారు. విజయనగరం మండల పరిధిలో 2019 మే నాటికి 4,887 పింఛన్లు ఉండగా.. ప్రస్తుతం ఆ సంఖ్య 6114కు చేరింది. కార్యక్రమాల్లో ఎంపీపీ మామిడి అప్పలనాయుడు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.



విజయనగరం రూరల్: ద్వారపూడిలో లబ్ధిదారునికి వైఎస్సార్ పింఛన్ కానుక అందిస్తున్న ఎంపీపీ అప్పలనాయుడు

పింఛన్ల పెంపు చారిత్రాత్మకం..

పూసపాటిరేగ (భోగాపురం): సామాజిక పింఛన్ల పెంపు నిర్ణయం చారిత్రాత్మకమని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. భోగాపురం ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ పింఛన్ల పెంపు, కొత్త పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి పింఛన్‌ను మూడు వేల రూపాయలకు పెంచి అవ్వాతాతలు, అక్కచెల్లెమ్మల మోములో ఆనందం పంచారన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు. భోగాపురం మండలానికి కొత్తగా మంజూరైన 112 పింఛన్లతో కలిపి 8555 మంది పింఛన్ లబ్ధిదారులకు ప్రతి నెలా 2,09,46,000 రూపాయలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి, ఎంపీపీ ఉప్పాడ అనూషారెడ్డి, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ యు. శివారెడ్డి, ప్రజా ప్రతినిధులు పడాల భానుప్రకాష్, పడాల శ్రీనివాసరావు, కొమ్మూరు సుభోషణరావు, సుందర హరీష్, కర్రోతు వెంకటరమణ, గరే మురళి, పి.రాంబాబు, అడపా ప్రసాదరావు, విజయభాస్కరరెడ్డి, పైడినాయుడు, తాతయ్యలు, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ బంగారయ్య, ఎజీఓ వెంకటరమణ పాల్గొన్నారు.



డెంకాడ: పింఛన్ కానుక అందిస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, తదితరులు

పింఛన్‌దారులకు ఆర్థిక భరోసా..

డెంకాడ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పింఛన్‌దారులకు ఆర్థికభరోసా కల్పించడంతో వారికి సమాజం, కుటుంబంలో కూడా గౌరవం పెరిగిందని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలో వైఎస్సార్ పింఛన్ పథకం ద్వారా ప్రతి నెలా రూ.2కోట్ల 24 లక్షలు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఏ రాష్ట్రంలో ఇవ్వనటువంటి విధంగా మన రాష్ట్రంలోనే పింఛన్ మూడు వేల రూపాయలు ఇస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగనన్న పాలనలో విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకువచ్చారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, జెడ్పీటీసీ సభ్యురాలు బడుకొండ లక్ష్మి, వైస్ ఎంపీపీ పిన్నింటి తమ్మునాయుడు, ఎంపీడీఓ స్వరూపారాణి, ఈఓపీఆర్‌డీ గనివాడ ప్రసాదరావు, మండల యువజన విభాగం అధ్యక్షుడు కరుమజ్జి త్రినాథరావు, సర్పంచ్‌లు పతివాడ గౌరి, లెంక లక్ష్మణరావు, బూర్లె అప్పలనాయుడు, గూడేల విష్ణు, అట్టాడ కృష్ణ, ఎంపీటీసీ సభ్యులు విజినిగిరి అచ్చంనాయుడు, పొంతపల్లి జగన్నాథం, గుడివాడ కిరణ్, పోలిపల్లి సొసైటీ అధ్యక్షుడు బాలి సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ నాయకులు పిట్టా అప్పారావు, ఎర్ర శ్రీనివాసరావు, మండల సత్యం, బమ్మిడి రమణ, సాడి ఈశ్వరరావు, బలసా అప్పారావు, చిట్టిరాజు, బడుకొండ రామునాయుడు, వివిధ విభాగాల ప్రతినిధులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు గుర్తింపు



పూసపాటిరేగ: సీహెచ్ అగ్రహారంలో ఆడుదాం ఆంధ్రా క్రీడలను తిలకిస్తున్న శ్రీనివాసరావు, జనార్దనరావు, రాధిక, తదితరులు



డెంకాడ: ఆడుదాం ఆంధ్రా క్రీడాకారులకు దుస్తులు అందిస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, తదితరులు



డెంకాడ: కొండరాజుపేటలో క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు

పూసపాటిరేగ: ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంతో క్రీడాకారులకు గుర్తింపు లభిస్తుందని జేసీఎస్ కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని సీహెచ్ అగ్రహారం సచివాలయాల పరిధిలో ఆడుదాం ఆంధ్రా క్రీడలను గురువారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏపీలో జరుగుతున్న క్రీడా సంబరాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. క్రీడలలో రాణించిన విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పి. అప్పలనాయుడు, మండల వైస్ ఎంపీపీ ఎస్. సత్యనారాయణరాజు, మహంతి జనార్దనరావు, కొత్తకోట శ్రీరాములు, ఎంపీడీఓ ఎం.రాధిక, ఈఓపీఆర్‌డీ శ్రీనివాసరావు, మండల ఇంజినీరింగ్ అధికారి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడా ప్రతిభ వెలుగులోకి..

డెంకాడ: ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ద్వారా క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభ వెలుగులోకి వస్తుందని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో క్రీడా పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు దుస్తులను ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడాకారులు మంచి ప్రతిభ కనబరిస్తే రాష్ట్ర స్థాయిలో గుర్తింపు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, జెడ్పీటీసీ సభ్యురాలు బడుకొండ లక్ష్మి, వైస్ ఎంపీపీ పిన్నింటి తమ్మునాయుడు, ఎంపీడీఓ స్వరూపారాణి, మండల యువజన విభాగం అధ్యక్షుడు కరుమజ్జి త్రినాథరావు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పోటీలను ప్రారంభించిన ఎంపీపీ

డెంకాడ: మండలంలోని కొండరాజుపేటలో ఆడుదాం ఆంధ్రా క్రికెట్ పోటీలను ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు ప్రారంభించారు. మోపాడ సచివాలయం పరిధిలోని క్రీడాకారులు పోటీల్లో తలపడ్డారు. కార్యక్రమంలో కొండరాజుపేట, డి.తాళ్లవలస సర్పంచ్‌లు సరగడ కల్యాణి, తోరోతు త్రిమూర్తులు, మాజీ సర్పంచ్ సరగడ బంగారురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కష్టాలు వింటూ.. అవసరాలు తెలుసుకుంటూ..



సిరిసహస్రకు అల్పాహారం పెడుతున్న కూరగాయల వ్యాపారి

- కూరగాయల వ్యాపారులకు చీరలు పంచిపెట్టిన సిరిసహస్ర

విజయనగరం: సంస్థ ఏర్పాటు చేసిన అనతికాలంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందుతున్న చిన్న శ్రీను సోల్జర్స్ సంస్థ గురువారం విభిన్న రీతిలో నిర్వహించిన కార్యక్రమం నగర ప్రజలను ఆకట్టుకుంది. నగరంలోని స్థానిక కోట జంక్షన్ వద్దకు సంస్థ ప్రతినిధులతో కలిసి వచ్చిన అధ్యక్షురాలు సిరిసహస్ర అక్కడ కూరగాయాలు వ్యాపారాలు చేసుకుంటున్న మహిళలతో మమేకమైంది. వారి కష్టాలను వింటూ.. అవసరాలను తెలుసుకున్నారు. వ్యాపారులు తెచ్చుకున్న అల్పాహారాన్ని వారితో కలిసి తిన్నారు. కూరగాయాలు తూకం వేసి విక్రయించారు. అనంతరం వారందరికీ చీరలు, పసుపు, కుంకుమలను అందజేశారు. దీంతో అక్కడి వారంతా ఆనందం వ్యక్తం చేస్తూ భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని దీవించారు. ఈ సందర్భంగా సిరిసహస్ర మాట్లాడుతూ, మీకు ఏ కష్టమొచ్చినా చిన్న శ్రీను సోల్జర్స్ అండగా ఉంటుందని, సంక్రాంతి పండగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

ఆధ్యాత్మిక భావాలతో ఉత్తమ సమాజం



ఆలయ పునః నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, తదితరులు

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: ఏ ప్రాంతంలో ఆధ్యాత్మిక భావాలు ఫరిడవిల్లుతాయో అక్కడ సమాజం ఉత్తమంగా తీర్చిదిద్దబడుతుందని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. నగరంలోని కంటుభుక్త వారి వీధిలో దాక్షాయనీ సమేత కైలాస నాథేశ్వర ఆలయ పునః నిర్మాణ పనులకు కోలగట్ల గురువారం శంకుస్థాపన చేశారు. 75 సంవత్సరాల కిందట నిర్మించిన ఆలయం శిథిలావస్థకు చేరుకోవడంతో ఆలయ కమిటీ సభ్యులు, పండితుల సూచన మేరకు ఆలయ పునఃనిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు సోమేష్, వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షుడు ఆశపు వేణు మాట్లాడుతూ, ఎంతో మహిమ గల దాక్షాయనీ సమేత కైలాసనాథేశ్వర ఆలయం పునః నిర్మాణానికి పూనుకోవడం గొప్ప విషయమన్నారు. శంకుస్థాపన కార్యక్రమం డిప్యూటీ స్పీకర్ స్వహస్తాలతో చేపట్టడం మరింత సంతోషాన్ని కలిగిస్తోందని చెప్పారు. ఈ సందర్భంగా కోలగట్ల వీరభద్రస్వామి ఆలయ నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం అందజేశారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఆశపు సుజాత, తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ నేడు

నెల్లిమర్ల: ప్రభుత్వం తాజాగా పెంచిన సంక్షేమ పింఛన్లను శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీఓ జి.రామారావు, నగర పంచాయతీ కమిషనర్ పి.బాలాజీప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు చేతుల మీదుగా మధ్యాహ్నం 2 గంటలకు పంపిణీ కార్యక్రమం ఉంటుందనిప పేర్కొన్నారు. నెల్లిమర్ల మండలంతో పాటు నగర పంచాయతీకి సంబంధించిన లబ్ధిదారులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరుకావాలని వారు కోరారు.

ఫుడ్ కమిషన్ సభ్యుడి పర్యటన



మధ్యాహ్న భోజనం నాణ్యతపై అధికారులతో మాట్లాడుతున్న ఫుడ్ కమిషన్ సభ్యుడు కాంతారావు

డెంకాడ: రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు బి.కాంతారావు గురువారం జిల్లాలో పర్యటించారు. డెంకాడ మండలం గుణుపూరుపేట, పెదతాడివాడ గ్రామాల్లోని రేషన్ డిపోలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిపోల్లో స్టాక్‌ను, సరుకుల నాణ్యతను పరిశీలించారు. స్టాక్ బోర్డులను సక్రమంగా నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. పెదతాడివాడ జిల్లా పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పిల్లలతో మాట్లాడి భోజనం నాణ్యత ,రుచిపై ఆరా తీశారు. ఎండీయూ వాహనం ద్వారా జరుగుతున్న రేషన్ సరుకుల పంపిణీని తనిఖీ చేశారు. పర్యటనలో డిప్యూటీ తహసీల్దార్ కొట్నాన శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మైనార్టీలను ఆదుకునే దిశగా చర్యలు

విజయనగరం అర్బన్: రాష్ట్రంలో పేద మైనార్టీ కుటుంబాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ఆ దిశగా మరిన్ని చర్యలు తీసుకుంటోందని ముస్లిం మైనారిటీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎం.డి.నసీర్ అన్నారు. మైనారిటీ అభివృద్ధి అంశాలపై గురువారం స్థానిక కంటోన్మెంట్‌లో ఉన్న కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో ముస్లింలకు ఎంతో మేలు జరిగిందన్నారు. అనంతరం పలువురు ముస్లిం, క్రిస్టియన్ ప్రతినిధులు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఆయనకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉమ్మడి విజయనగరం జిల్లా కోఆప్షన్ సభ్యుడు నూర్ బాషా, డైరెక్టర్ మాదినా, వజీద్, బాషా, తదితరులు పాల్గొన్నారు.



ముస్లిం మైనారిటీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎం.డి.నసీర్‌ను కలిసిన మైనారిటీ ప్రతినిధులు